అర్ధంతరంగా నిలిచిన మరమ్మతులు



10వ డివిజన్‌లో పైప్‌లైన్ మరమ్మతుల కోసం తవ్విన గుంత

- నగరంలోని 10వ డివిజన్‌లో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ
- మరమ్మతుల కోసం గుంత తవ్వి, వదిలేసిన మున్సిపల్ సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని 10వ డివిజన్ మొత్తం తాగునీరు సరఫరా జరిగే పైప్‌లైన్ గత కొన్నిరోజులుగా లీకేజీ అవుతోంది. దీంతో తాగునీరు మొత్తం రోడ్డు పాలవుతోంది. ఈక్రమంలో ఇటీవల మున్సిపల్ వాటర్ వర్క్స్ అధికారులు మరమ్మతుల కోసం రోడ్డుమీద పెద్ద గుంత తవ్వారు. 5ఫీట్ల లోతున్న గుంతచుట్టూ ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు. మూడు రోజులు కావస్తున్నా అధికారులు మరమ్మతులు చేపట్టడం లేదు. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గుంత తీసిన స్థలానికి సమీపంలో పాఠశాలలు ఉన్నాయి. ఈక్రమంలో చిన్న పిల్లలు ప్రమాదవశాత్తు గుంతలో పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా..

10వ డివిజనల్‌లో ప్రజల తాగునీటి అవసరాల కోసం తాత్కాలికంగా ట్యాంకర్‌ల ద్వారా నీటిని సరఫారా చేస్తున్నారు. కానీ అరకొర నీటి సరఫరాతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్యాంకర్ల వద్ద నీటికోసం మహిళలు ఘర్షణపడుతున్నారు. బల్దియా అధికారులు మాత్రం మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులు వెంటనే పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యపై అధికారులను 'సాక్షి' వివరణ కోరగా.. పైపులైన్‌లో ఎక్కడ సమస్య ఉందో గుర్తించామన్నారు. రెండు రోజుల్లో పైపుకు మరమ్మతులు చేపట్టి, తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

మరమ్మతులు పూర్తిచేయాలి..

వారం రోజులుగా మంచినీటికి ఇబ్బందులు కలుగుతున్నాయి. మున్సిపల్ వాటర్ రావడం లేదు. అధికారులను ప్రశ్నిస్తే పైపుల మరమ్మతులు చేస్తున్నాం అంటున్నారు. కానీ ఇప్పటికీ పూర్తిచేయలేదు. అధికారులు స్పందించి మరమ్మతులను పూర్తిచేసి, తాగునీటిని సరఫరా చేయాలి. –రషీద్, కాలనీవాసి

గుంతను వెంటనే పూడ్చాలి..

బల్దియా అధికారులు తవ్విన గుంత ప్రమాదకరంగా మారింది. రోడ్డుమీదనే గుంతను తవ్వడంతో పాదాచారులు, చిన్నపిల్లలు, వృద్ధులు గుంతలో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మరమ్మతులు చేపట్టి గుంతను పూడ్చాలి.

–మహేష్, యుఎస్‌ఎఫ్ఐ నాయకుడు

కుమురం భీమ్‌కు ఘన నివాళి





నగరంలో నివాళులు అర్పిస్తున్న దాదన్నగారి విఠల్‌రావు, నాయకులు.. ఆకుల కొండూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం ఆదివాసి పోరాట యోధుడు కుమురం భీమ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో భీమ్ విగ్రహాలు, చిత్రపటాలకు ఆదివాసి నాయకపోడు సంఘం నాయకులు, వివిధ పార్టీల నేతలు, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. భీమ్ చేసిన పోరాటాలను కొనియాడారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం సర్కారుతో పోరాడిన కుమురం భీమ్ గిరిజనులకు ఆరాధ్య ధైవంగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.



మల్లారం గ్రామంలో..



డిచ్‌పల్లిలో..



సిరికొండలో..

క్లుప్తంగా

సదస్సును జయప్రదం చేయండి



తెయూ(డిచ్‌పల్లి): కాకతీయ యూనివర్సిటీ కేంద్రంగా ఈ నెల 24న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్‌ఎఫ్ జాతీయ కార్యదర్శి బిక్కి మురళికృష్ణ మాదిగ, జిల్లా ఇన్‌చార్జి శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీలో మంగళవారం ఆయన మాదిగ విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ విద్యార్థి, నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ద్రోహం చేశారని మండిపడ్డారు. మాదిగలపై జరుగుతున్న అన్యాయంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు దినేష్ మాదిగ, వెంకట రమణ మాదిగ, నరేష్, శేఖర్, చరణ్ పాల్గొన్నారు.

చెరువులో చేపపిల్లల విడుదల



సిరికొండ: మండల కేంద్రంలోని ఎల్లమ్మ చెరువులో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన చేప పిల్లలను మంగళవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి విడుదల చేశారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చొరవతో మండలంలోని 47 చెరువులకు గాను 6,51,150 చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేసిందని తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన గంగపుత్రులకు జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి చేప పిల్లలను పంపిణీ చేశారు. జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మండలాధ్యక్షుడు సతీష్, కాంగ్రెస్ నాయకులు దేగాం సాయన్న, సంతోష్‌నాయక్, నర్సారెడ్డి, లక్ష్మణ్, ఎర్రోల్ల గంగాధర్, ఆసిఫ్ పాల్గొన్నారు.

పోషకాహార లోపం తగ్గించాలి



సిరికొండ: చిన్నారుల్లో పోషకాహార లోపం తగ్గించాలని భీమ్‌గల్ ఏసీడీపీవో జ్ఞానేశ్వరి అన్నారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పోషణలోపం తగ్గించడంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిశువు, చిన్న పిల్లల పోషణ, గృహంలో నవజాత శిశువు సంరక్షణ, పసిబిడ్డ సంరక్షణపై మార్గదర్శకాలు, తల్లి పోషకాహారం ప్రాముఖ్యత, కీలక ఫలితాలను మానిటరింగ్ చేయడం, పోషకాహార లోపాన్ని పరిష్కరించడానికి సామాజిక ప్రవర్తనలో మార్పు లాంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. సిబ్బంది రాంబాబు, ప్రకాష్, సూపర్‌వైజర్లు సవిత, శారద, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈనెల 26, 27న జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు కోరారు. నగరంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడేళ్లుగా జిల్లాలో పార్టీ పనితీరుతోపాటు భవిష్యత్ కార్యాచరణను సభలో చర్చించనున్నారు. జిల్లాలోని కార్మిక, కర్షక, మహిళలు పెద్ద ఎత్తున సభల్లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు వెంకట్‌రాములు, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం



నిజామాబాద్‌అర్బన్: జిల్లాకేంద్రంలోని ఆదర్శ నగర్‌లో సీఎస్‌సీ ఆధార్ సేవా కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సెంటర్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలనందించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. మున్సిపల్ కమిషనర్ మకరందు, ఆర్డీవో రాజేంద్ర కుమార్, తహసీల్దార్లు నాగార్జున (నార్త్), బాలరాజు (సౌత్), మేనేజర్లు కార్తిక్, గౌతమ్మ్యాకల పాల్గొన్నారు.

ముగ్గురి బైండోవర్

వర్ని(మోస్రా): మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన ముగ్గురిని అటవీశాఖ అధికారులు మోస్రా తహసీల్దార్ మారుతి ఎదుట మంగళవారం బైండోవర్ చేశారు. జూన్‌లో చింతకుంట అటవీ ప్రాంతంలో చెట్లను నరికి అటవీ భూమిని చదును చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో సదరు వ్యక్తులపై చర్య తీసుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు.

అప్పుల సంగతి హామీలిచ్చే ముందు తెలియదా?

- అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నాయకులు

సుభాష్‌నగర్: మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని సీఎం రేవంత్‌రెడ్డి కల్లిబొల్లి మాటలు చెప్తున్నారని, అప్పుల సంగతి ఎన్నికల్లో హామీలిచ్చే ముందు తెలియదా అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పదేళ్ల తెలంగాణ ప్రజలను మోసం చేసి ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా అధికారం కోల్పోయిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. వంద రోజుల్లో హామీలు అమల్జేస్తానన్న కాంగ్రెస్.. పది నెలలు గడుస్తున్నా.. ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ అర్బన్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు శిథిలావస్థకు చేరి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని, ఆ ఇళ్ల మరమ్మతులకు వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్‌చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందుదొందేనని, సీఎం రేవంత్‌రెడ్డికి నామినేటెడ్ పదవులపై ఉన్న శ్రద్ధ జిల్లా అభివృద్ధిపై లేదన్నారు. మోసపూరిత మాటలతో కాలయాపన చేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని, బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, ఇప్పకాయల కిషోర్, బీఆర్ శివప్రసాద్, పవన్ ముందాడ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, మేయర్ నీతూకిరణ్, నాయకులు

ఇందూరు నగరాభివృద్ధికి కృషి

నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలో ఇందూరు నగరాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తన ధ్యేయమని, అందుకు అవసరమైన అభివృద్ధి పనులు చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. 22, 23, 24, 34, 37, 39 డివిజన్లలో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్లు ఇప్పకాయల సుమిత్ర, బూరుగుపల్లి కల్పన, ఉమారాణి, నీచంగ్ లత, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాలపై దాడులు చేస్తే ఊరుకోం



పెర్కిట్(ఆర్మూర్): హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ ఆలయాలను ధ్వంసం చేస్తే ఊరుకోమని హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఆలయాల ధ్వంసంపై రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆలయాలపై దాడులను ఖండిస్తూ మంగళవారం ఆర్మూర్ మండలం అంకాపూర్ 63వ నెంబరు జాతీయ రహదారిపై అంకాపూర్ హిందూ సమితి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హైదరబాద్‌లో ముత్యాలమ్మ గుడిని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ధర్నా చేస్తున్న వారిని శాంతింప చేయ డంతో ధర్నా విరమించారు. హిందూ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నిజామాబాద్‌అర్బన్: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కరీంనగర్ మాజీ మేయర్, ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్‌సింగ్ అన్నారు. కోటగల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఏడాది మార్చిలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంఈవోలు సేవాలా నాయక్, సాయిరెడ్డి, కృపాల్ సింగ్, సురేష్, తదితరులు ఉన్నారు.

ఖలీల్ వాడి: రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులను ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్ మంగళవారం కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్, ప్రభుత్వ ప్లీడర్ వెంకట రమణ గౌడ్, న్యాయవాదులు జగదీశ్వర్ రావు, కష్టా నంద్, రాజ్ కుమార్ సుబేదార్, డాక్టర్ పులి జైపాల్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో అన్ని వర్గాలకు అన్యాయం



ధర్పల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ విమర్శించారు. మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో మంగళవారం ఆయన పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు హనుమంతు రెడ్డి, మహిపాల్ యాదవ్, రాజ్ పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పురస్కారాల ప్రదానం

ఖలీల్‌వాడి: జూనియర్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ నిజామాబాద్ స్ఫూర్తి పురస్కారాలకు కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ కు చెందిన ఉట్నూర్ నరేష్, మాలవత్ పావని ఎంపికయ్యారు. హైదరాబాద్ జేసీఐ బంజారా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'గోవిందం' జోన్ కాన్‌లో పురస్కారాలను ప్రదానం చేశారు. జేసీఐ స్ఫూర్తి వజ్జ మహేందర్, క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



తాళ్లరామడుగులో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్‌నాయక్



అమృతాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి

డిచ్‌పల్లి/సిరికొండ: డిచ్‌పల్లి, సిరికొండ మండలాల్లోని పలు గ్రామాల్లో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు స్థానిక సొసైటీల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లి సొసైటీ ఆధ్వర్యంలో అమృతాపూర్ గ్రామంలో, డిచ్‌పల్లి ఖిల్లా సొసైటీ ఆధ్వర్యంలో ఘన్‌పూర్, నడిపల్లి, నడిపల్లి తండా, దూస్‌గాం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్లు రాంచందర్ గౌడ్, చింత శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. సిరికొండ మండలంలోని రావుట్ల, న్యావనంది, దుప్య తాండ, పందిమడుగు, చీమన్‌పల్లి, తాటిపల్లి, లొంక తాండ, హుస్సేన్‌నగర్, తాళ్లరామడుగు గ్రామాల్లో ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను చైర్మన్ తారాచంద్‌నాయక్ ప్రారంభించారు. సర్పంచ్ తండా, గోప్య తండా, గడ్డమీది తండాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఐకేపీ సీసీ పుష్ప ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, బాకారం రవి, నాయకులు కుమ్మరి చిన్న గంగారాం, నవీన్, కులాచారి సతీష్‌రావు, జగదీష్, ధర్మాగౌడ్, శ్యాంసన్, సాయిలు, రాగం గంగాధర్, నర్సయ్య, దేవకరుణ, ఎర్రన్న, బాలరాజ్‌నాయక్, చందర్‌నాయక్, లింగారెడ్డి, సంతోష్‌నాయక్, శివాజీనాయక్, రమేష్, రవిందర్‌నాయక్, రాజేశ్వర్‌గౌడ్, రాజారెడ్డి, సంతోష్, ప్రసాద్, శ్రీనివాస్, బన్నాజీ, అంబర్‌సింగ్, దేవేందర్, అరుణ్, జీవన్‌నాయక్, సర్య, లింబ్యానాయక్, రాంచందర్, శ్రీను, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి



పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్లు



రత్నాకర్ తల్లిని పరామర్శిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్‌నాగారం: పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్-రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ నాయకులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్, ప్రయివేటు ఆస్పత్రులలో అనుమతించాలని, పీఆర్సీ అమలు చేయాలని ఆయనను కోరారు. జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, కోశాధికారి నారాయణ, నాయకులు మధుసూదన్, కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..

నిజామాబాద్ సిటీ: ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సరాల రత్నాకర్ ఇంటికి మంగళవారం ఆయన వెళ్లి చికిత్స పొందుతున్న రత్నాకర్ తల్లిని పరామర్శించారు. నాయకులు గడుగు గంగాధర్, సునీల్ రెడ్డి, జావెద్ అక్రం, రఘువీర్, రాంభూపాల్ తదితరులున్నారు.

పెండింగ్ డీఏలు వెంటనే అందించాలి



మోపాల్/నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లును విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీ పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, భట్టు బద్రినాథ్ ఉపాధ్యాయులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,200	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	74,925		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	30	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	90
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	80	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం (తెలుగు) - 10.20, 1.20, 4.20 10.30, దేవర పార్ట్-1 (తెలుగు)- 7.25
స్క్రీన్-2	కల్లుకంపౌండ్(తెలుగు)-10.40, జనక అయితే గనక -1.30, లవ్‌రెడ్డి -4.30, జిగ్రా(హిందీ)- 10.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30 4.35 7.40, 10.40, ఖడ్గం(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వేట్టయన్(తెలుగు)- 10.10 ది వైల్డ్ రోబోట్ - 1.40, 7.45, 10.15, దేవర పార్ట్-1(తెలుగు)- 4.10
స్క్రీన్-2	ది వైల్డ్ రోబోట్(తెలుగు)-10.30, విశ్వం (తెలుగు) - 1.00 7.15, జనక అయితే గనక -4.15 10.30
స్క్రీన్-3	ఇద్దరు (తెలుగు)-10.00, లవ్‌రెడ్డి (తెలుగు) - 1.00 ,7.30, వేట్టయన్ (తెలుగు) - 4.00, ఖడ్గం (తెలుగు) - 10.30
స్క్రీన్-4	రివైన్డ్(తెలుగు)-10.25, వీక్షణం(తెలుగు) - 1.20, జిగ్రా(హిందీ) -4.00, వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	జనక అయితే గనక (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వేట్టయన్(తెలుగు)

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయండి



నిజామాబాద్ అర్బన్: డింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. నాయకులు ప్రతాప్, వల్లకాటి వెంకటేష్, గణేష్, శేఖర్, వెంకట్, శ్రీను, శ్రావణ్, చైతన్య, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.